ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

అధికార భాష - తెలుగు - ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులుగా శ్రీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ గారి పదవీ కాలపరిమితిని మరొక రెండు సంవత్సరములు అనగా 26.08.2021 నుండి 25.08.2023 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు - జారీ.

యువజన అభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక (సి & ఓ.ల్) శాఖ

జి.ఓ.ఎం.ఎస్.నెం.17 తేదీ: 05.08.2021.

పరిగణన పత్రములు :-

1) జి.ఓ.ఎం.ఎస్.నెం.10, యువజన అభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక (హెచ్ & ఓ.ల్) శాఖ, తేదీ:13.08.2019.

2) జి.ఓ.ఆర్.టి.నెం.2212, ప్రధాన పరిపాలన (పొలిటికల్.ఎ) శాఖ, తేది:09.10.2019.

****

ఉత్తర్వు:

పై మొదటి పరిగణన పత్రం ప్రకారం రాష్ట్రంలో అధికార కార్యకలాపాల నిమిత్తం, అధికార భాష యైన తెలుగును పరిపాలనలో ఇతోధికంగా ఉపయోగించడానికి తగువిధంగా చర్యలు చేపట్టడానికి, పరిపాలనలో తెలుగు వాడుక ప్రగతి సమీక్షించి, ప్రభుత్వానికి తగు సూచనలు, సిఫార్సులు చేయుటకు 1966 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ అధికార భాషా చట్టం 5 (1) వ విభాగాన్ననుసరించి, ప్రభుత్వం అధికార భాషా సంఘమునకు అధ్యక్షులుగా శ్రీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ గారిని నియమించడం జరిగినది. వీరియొక్క పదవీ కాలం, పదవీ బాధ్యతలు చేపట్టిన తేదీ నుండి రెండు సంవత్సరములుగా నిర్ణయించడము జరిగినది. శ్రీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ గారు 26.08.2019న అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. వీరియొక్క పదవీ కాలపరిమితి 25.08.2021 తో ముగియబోవుచున్నది.

2. పై మొదటి పేరా లోని విషయమును పరిగణనలోనికి తీసుకొని, ప్రభుత్వం అధికార భాషా సంఘం అధ్యక్షులుగా శ్రీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ గారి పదవీ కాలపరిమితిని మరొక రెండు సంవత్సరములు అనగా 26.08.2021 నుండి 25.08.2023 వరకు పొడిగించడమైనది.

3. అధికార భాషా సంఘం అధ్యక్షులుగా శ్రీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ గారికి, జి.ఓ.ఆర్.టి.నెం.2212, ప్రధాన పరిపాలన (పొలిటికల్.ఎ) శాఖ, తేది:09.10.2019 లో తెలిపిన ప్రకారం క్యాబినెట్ ర్యాంక్ హోదా కలిగిన మంత్రివర్యులకు వర్తించే జీతభత్యాలు మరియు ఇతర సదుపాయాలు కల్పించబడును.

4. అధికార భాషా సంఘం అనుసరించవలిసిన కార్య విధానములు మరియు ఆంధ్రప్రదేశ్ అధికార భాషా వ్యవహారాలు చూసే అదనపు / సంయుక్త / ఉపకార్యదర్శి హోదాలో ఉన్న అధికారి ఈ సంఘానికి కార్యదర్శిగా వ్యవహరించు అంశములు పై మొదటి పరిగణన పత్రంలో నిర్వచించడమైనది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీద జారీచేయడమైనది)

రజత్ భార్గవ

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

ప్రతులు :-

శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గారు, అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘము.

అన్ని సచివాలయ శాఖలకు / అందరు శాఖాధిపతులు / అందరు జిల్లా కలెక్టర్లకు.

కమీషనర్, ముద్రణ, స్టేషనరీ మరియు సామాగ్రి కొనుగోలు శాఖ, విజయవాడ.

(ఈ ఉత్తర్వులు ఆంధ్రప్రదేశ్ గెజిట్ లో వెంటనే ప్రచురించు నిమిత్తం)

(త్రిప్పి చూడుము)

సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ, విజయవాడ.

పే అండ్ అకౌంట్స్ అధికారి ,విజయవాడ / ఉప పే అండ్ అకౌంట్స్ అధికారి, సచివాలయ శాఖ.

కమీషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ. (పత్రిక ప్రచురణ గురించి)

కార్యదర్శి, అధికార భాషా సంఘం, సచివాలయం. / అధికార భాష తనిఖీ అధికారులకు.

అకౌంటెంట్ జనరల్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.

నకలు :-

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి ఆంతరంగిక కార్యదర్శి గారికి.

అందరి మంత్రుల కార్యాలయాలకు.

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గారికి, యువజన అభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ.

ముఖ్యమంత్రి గారి కార్యదర్శి గారికి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం.

ఆర్థిక -ప్రణాళిక (ఆర్థిక - ఖర్చులు) శాఖ, సచివాలయం.

భారత ప్రభుత్వ (అధికార భాష) శాఖలకు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, విజయవాడ.

స్టాక్ ఫైల్

// ఉత్తర్వుల మేరకు :: జారీచేయడమైనది //

విభాగాధికారి